


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

June 2020

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 12 | పేజీలు : 3

## ఆంధ్రవిశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో 4వ స్థానం

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో 4వ స్థానంలో నిలచింది. నేచర్ ఇండెక్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో 4వ స్థానంలో నిలచిందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది అందించిన సహకారంతో ఇది సాధ్యపడిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహం, మార్గదర్శకం ఎంతో ఉపకరించాయన్నారు. ఐఐటీ భువనేశ్వర్, ఐఐటి ముంబాయి మెదటి రెండు స్థానాలలో నిలచాయన్నారు. సంత్ గడ్జి బాబా అమర్‌వతి విశ్వవిద్యాలయం, ఐఐటిహెచ్ హైదరాబాద్‌లు సంయుక్తంగా మూడో స్థానలో నిలవడం జరిగిందన్నారు. దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయా లలో మెదటి స్థానంలో నిలచే దిశగా ఏయూ పనిచేస్తోందన్నారు. గడచిన ఏడాది కాలంలో ఎన్నో సంస్కరణలు చేపట్టడం సాధ్యపడిందన్నారు. విద్యార్థి కేంద్రంగా విద్యను అందించడం జరుగుతోందన్నారు. మత్స్యకారులకు పూర్తిస్థాయిలో నైపుణ్యాలను అందించి ఉపాధి కల్పించే కేంద్రం, పూర్తిస్థాయిలో సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ఏర్పాటు జరిగాయన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి సహ కారం అందించిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ విజయ సాయి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఏయూ టాప్

### రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో నెంబర్ వన్

### జాతీయ స్థాయిలో 19వ స్థానం

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, జూన్:** జాతీయ స్థాయిలో కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ అందించే నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్(ఎన్ఐఆర్ఎఫ్)లో ఏయూ రాష్ట్రంలోనే నెబర్ వన్‌గా నిలచింది. జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాల విభాగంలో 19వ స్థానాన్ని, విద్యా సంస్థల విభాగంలో 36వ స్థానాన్ని సాధించింది.ఇంజనీరింగ్ కళాశాలల విభాగంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల(అటానమస్) 69వ స్థానాన్ని, ఫార్మశీ కళాశాలల విభాగంలో ఏయూ ఫార్మశీ కళాశాల 34వ స్థానాన్ని సాధించాయి.

ఏయూ తరువాత శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయాల విభాగంలో 38వ స్థానంలో విద్యా సంస్థల విభాగంలో 69వ స్థానంలో నిలచింది. రాష్ట్రంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం మేటిగా నిలుస్తోంది. గతేడాది కంటే విద్యాసంస్థల సంఖ్య పెరగడంతో పోటీ పెరిగింది. అయినప్పటకీ వర్సిటీ అత్యుత్తమ ర్యాంకులను సాధించింది. బోధన, అభ్యసన వనరులు, పరిశోధనలు, పట్టబద్రులైన విద్యార్థుల ప్రగతి ఉపాధి, ఎంటర్‌ప్యూనర్ షిప్, అవుట్‌రీచ్, ఇంక్లూజివిటీ, వివిధ వర్గాల అభిప్రాయం, అవగాహలను పరిగణలోనికి తీసుకుని ఈ ర్యాంకులను అందిస్తారు.

ఐదు విభాగాలలో సాధించిన మార్కులు(స్కోర్) అధారంగా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులను అందిస్తారు. గతేడాది కంటే ఈ విద్యా సంవత్సరంలో విద్యాసంస్థల సంఖ్య గణనీయంగా పెరిగింది. విద్యాసంస్థల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఈ సంవత్సరం ఏయూ 19వ స్థానంలో నిలచి 53.82 శాతం స్కోర్‌ను సాధించింది. గతేడాది 16వ స్థానంలో నిలచినప్పటికీ (52.11) శాతం స్కోర్‌ను మాత్రమే పొందింది. ఐదు విభాగాలలో ఏయూ తన ప్రగతిని మెరుగు పరచుకున్నట్లు ఈ స్కోర్ స్పష్టం చేస్తోంది. బోధన, అభ్యసన వనరుల విభాగంలో 63.77 శాతం, పరిశోధన విభాగంలో 25.99 శాతం, పట్టబద్రుల ప్రగతి విభాగంలో 86.10 శాతం, అవుట్‌రీచ్ విభాగంలో 56.86 శాతం, పర్‌సెప్షన్ విభాగంలో 39.82 శాతం స్కోర్‌ను సాధించి మెత్తం 53.82 శాతం స్కోర్‌ను పొందింది. గతేడాది కంటే ఇది 2.58 శాతం స్కోర్ అధికంగా సాధించింది.

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లలో మెరుగైన స్థానాన్ని సాధించడం పట్ల వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం, తోడ్పాటును అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి, విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వర్సిటీ మరింత మెరుగైన స్థానాలను సాదించే దిశగా పనిచేయాలని వీసీ వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బందికి సూచించారు.. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలకు రోల్ మోడల్‌గా ఏయూను నిలపాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో మెరుగైన స్థానాలను సాధించడం పట్ల ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ హర్షం వ్యక్తం చేశారు.

## ఏయూ-అవంతి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు శంకుస్థాపన



**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో అవంతీ ఫీడ్స్ ఏర్పాటు చేస్తున్న స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణానికి గురువారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శంఖుస్థాపన జరిపారు. ఏయూ మెరైన్ లివింగ్ రిసోర్స్ భవనంలో జరిగిన కార్యక్రమంలో పూజా కార్యక్రమాలు జరిపి భవన నిర్మాణాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రూ 1.25 కోట్లు వ్యయంతో ఏయూ-అవంతి ఆక్వాకల్చర్ స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మత్స్యకార యువతకు నైపున్యాలను అందించి, ఉపాధిని కల్పించడానికి ఈ కేంద్రం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నారు. విశ్వవిద్యాలయానికి, అవంతి సంస్థకు ఈ కేంద్రం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. త్వరలో విశ్వవిద్యాలయంలో మరో మూడు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. హూన్ మేరిటైం సంస్థతో, ఎన్ఐఎఫ్‌డితో, భారత ప్రభుత్వం-రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త సహకారంతో ఐటి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి వీటిని ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచుతామన్నారు. విశ్వవిద్యాలయా లు జ్ఞాన కేంద్రాలుగా, పరిశోధన నిలయాలుగా ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విభాగాలలో ప్రతీ ఆచార్యుడు పరిశోధన ప్రాజెక్టులను సాధించడం, నిర్వహించడం ఎంతో ప్రధానమన్నారు. త్వరలో అకడమిక్ ఆడిట్‌ను నిర్వహించిన ప్రతీ ఆచార్యుని ప్రగతిని గణిస్తామన్నారు. ఆచార్యులు నిరంతరం పరిశోధనలు జరుపుతూ, పరిశోధనా పత్రాలను ప్రచురించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయంలో ఉపాధి అవకాశాల కల్పన సమయంలో పరిశోధన అనుభవం కలిగిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశ్వవిద్యాలయాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దడంలో కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంద న్నారు. దీనిలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. నైపుణ్య శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల నిపుణులను విశ్వవిద్యాలయంలో అతిధి అధ్యాపకులుగా ఆహ్వానించాలన్నారు. తద్వారా విద్యార్థులకు పరిశ్రమల్లో పనిచేయడానికి అవసరమైన జ్ఞానం,నైపుణ్యాలు అందించడం సాధ్యపడుతుందన్నారు. అవంతి ఫీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్, అవంతీ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అల్లూరి ఇంద్ర కుమార్ మాట్లాడుతూ మత్స్యకారుల సంపూర్ణ వికాసానికి, ప్రగతికి కేంద్రం ఉపకరిస్తుందన్నారు. ఈ దిశగా తమ సంస్థ సంపూర్ణ సహకారాన్ని అందిస్తుంద న్నారు. అవంతి సంస్థ వెన్నంటి నిలుస్తూ భవిష్యత్ కార్య క్రమాలను చేపట్టడం జరుగు తుందన్నారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం వంటి ప్రతిష్టాత్మక సంస్థతో కలసి పనిచేయడం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, ఆర్అండ్ డి డీన్ ఆచార్య ఏ.భుజంగ రావు, ఎంఎల్ఆర్ విభాగాధిపతి పి.జానకీరామ్, వర్సిటీ చీఫ్ ఇంజనీర్ శంకర రావు, విభాగ ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

### త్వరలో మరో మూడు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

## వర్సిటీలో వైఎస్ఆర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయండి

### రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేసిన ఏయూజేఏసీ



**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉద్యోగులు జేఏసీ కోరింది. సోమవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటా అధ్యక్షులు జాలాది రవి మాట్లాడుతూ ప్రస్తుతం వర్సిటీలో ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి ఫైబర్ విగ్రహం స్థానంలో కొత్తగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వై.ఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో విశ్వవిద్యాలయాల స్థాపన, ఉద్యోగులకు సముచిత గౌరవం దక్కాయన్నారు. ఆయన మార్గంలో నేడు తనయుడు వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అదే ప్రేమును విశ్వవిద్యాలయాల ఉద్యోగులపై చూపుతున్నారన్నారు. ఏయూఇయూ అధ్యక్షుడు డాక్టర్ జి. రవికుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు హెల్త్ కార్డులను అందించిన ఘనత వై.ఎస్ జగన్ మోహన రెడ్డికే చెల్లుతుందన్నారు.

# ఆచార్యులకు నూతన పదవీ బాధ్యతలు

## ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పలువురు ఆచార్యులకు నూతన పదవీ బాధ్యతలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అందించారు. ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆచార్య ఆర్.శివ ప్రసాద్‌కు ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆంగ్ల విభాగం ఆచార్యులు పి.ఆర్ కర్మాకర్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్, కామర్స్ చైర్మన్‌గా నియమితులయ్యారు. హిందీ విభాగం ఆచార్యులు ఎన్.సత్యనారాయణను ఫ్యాకల్టీ ఆఫ్ ఓరియంటల్ లాంగ్వేజెస్ చైర్మన్‌గా, వర్సిటీ మెటీరియాలజీ-ఓషనోగ్రఫీ విభాగాధిపతిగా డాక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర నాయుడు నియమితులయ్యారు. ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆచార్య ఎస్.కె భట్టి, కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు.

# 5న డయల్ యువర్ యూనివర్సిటీ

## విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమివ్వనున్న అధికారులు

**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతీ నెల మెదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 5వ తేదీ ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిస్తారు. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తన సందేహాలకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. ప్రతీ నెల మొదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీని నిర్వహించడం జరుగుతుదని పరిపాలనా విభాగం డిఆర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వాస్తవాలు తెలపడంతో వివాదం సమసింది

## రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్

**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం ఆచార్యులు డాక్టర్ పేపేటి ప్రేమానందంతో నెలకొన్న వివాదం సామరస్యంగా ముగిసిందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తెలిపారు. సంబంధిత ఫైల్ సంతకం కావడానికి పట్టిన సమయం, వాటికి గల కారణాలను వివరించడం జరిగిందన్నారు. తాము ఇచ్చిన సమాధానంతో ఆయన ఏకీభవించి, పూర్తిగా సంతృప్తి చెంది తన ఆందోళన విరమించారన్నారు. పత్రికల్లో తాను ఆచార్య ప్రేమానందంకు క్షమాపణ చెప్పినట్లు వచ్చినదానిలో వాస్తవం లేదన్నారు. తమ మధ్య ఏర్పడిన సమాచార లోపాన్ని కలసి మాట్లాడుకోవడం, పరస్పరం చర్చించుకోవడంతో ఆచార్య ప్రేమానందం సంతృప్తి చెందారన్నారు. దీనితో ఆయన వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించినట్లు మీడియాకు వెల్లడించా రన్నారు. విశ్వవిద్యాలయం తనకు తల్లివంటిదని, ఇక్కడ పనిచేసే వారందరూ తనకు సోదర సమానులని చెప్పారన్నారు. అనంతరం తనతో ఆచార్య ప్రేమానందం కరచాలనం చేసి పరస్పరం కలసి పనిచేయాలని నిర్ణయించామన్నారు.

# సిటియూ బ్రోచర్ విడుదల

## -ప్రవేశ పరీక్ష నిర్వహణ బాధ్యత ఏయూకు

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, జూన్:** కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం ప్రవేశాల బ్రోచర్‌ను సిటియూ చీఫ్ మెంటార్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం ఉదయం తన కార్యాలయంలో విడుదల చేశారు. 2020-21 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ బాధ్యతను ఏయూకు అప్పగించి నట్లు తెలిపారు. ఏయూ ప్రవేశాల సంచాలకుల కార్యాలయం(డిఒఏ) ద్వారా ప్రస్తుత విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియను నిర్వహిస్తా మన్నారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల, ప్రవేశ పరీక్షల నిర్వహణ, కౌన్సెలింగ్, ప్రవేశాల ప్రక్రియ బాధ్యతలను ఏయూ చేపడుతుందని వెల్లడించారు. దేవ వ్యాప్తంగా విద్యార్థులు దీనిలో ప్రవేశం పొందవచ్చునన్నారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ఇతర రాష్ట్రాలలో సైతం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరలో కోర్సుల వివరాలు, ప్రవేశాల విధానం సంబంధిత పూర్తి సమాచారంలో నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో తమ సేవలను అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షలను సాకారం చేసే దిశగా విశ్వవిద్యాలయం పనితీరు ఉంటుదన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సిటియూ స్పెషల్ ఆఫీసర్ హెచ్.లజపతి రాయ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్.వి.ఎస్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూకు యూనిసెఫ్ ప్రశంసలు

**ఏయూ న్యూస్, జూన్:** ఏయూ జాతీయ సేవా విభాగం ప్రొగ్రామ్ అధికారులు వలంటీర్లు కోవిడ్-19ను సమర్థవంతంగా ఎదుర్కొనుటలో భాగంగా సమాజంలో అవగాహన కల్పించుటలో ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా ట్రైనింగ్ల ద్వారా అవగాహన కల్పించడంలో ప్రముఖ పాత్ర వహించారని నివారణ చర్యలలో భాగంగా వ్యక్తుల ప్రవర్తనలో మార్పుతెచ్చుటకు చేతులను శుభ్రంగా సబ్బుతో కడుగుకోవాలని, భౌతిక దూరం. పాటించాలని వాటి ఆవశ్యకతను సమాజం అవగాహన కల్పించి మంచి మార్పునకు తమవంతు కృషిని జీతాయ సేవా పథకం ద్వారా అందించనందుకు యూనిసెఫ్ హైదరాబాద్ ముఖ్య క్షేత్ర అధికారి మైటల్ రస్ల ఏయూకి తమ ప్రశంసలను. తెలిపారు. కోవిడ్ సమర్థవంతంగా విభిన్న ప్రసారమాధ్యమముల ద్వారా యున్ఎస్ఎఫ్ వలంటీర్లను రథసారథులుగా విశాఖలోని మురికివాడలలో అవగాహన కల్పించి కోవిడ్ను నివారించుటకు ఒక ప్రాజెక్టు మంజూరు చేసినట్లు తెలిపారు. మురికివాడలలో వృద్ధులను, గర్భిణీ స్త్రీలను, పిల్లలను లక్ష్యంగా చేసుకొని వారికి తగు జాగ్రత్తలు తెలిపి వాటి ఆవశ్యకతను గుర్తించి ఈ ప్రాజెక్ట ను ఏయూ ఎన్ఎస్ఎస్ విభాగమునకు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఉపకులపతి, ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి, ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. కృష్ణమోహన్, ఏయూ ఎన్ఎస్ఎస్ ట్రైనింగ్ కోర్డినేటర్ వి. రామచంద్రరావ ఏయూ ఎన్ఎస్ఎస్ కోరినేటర్ డా. యస్. వారనాథన్ను అభినందించారు.

# డయల్ యవర్ యూనివర్సిటీ నిర్వహణ

## రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ విద్యార్థుల సందేహాలకు సమాధానమిచ్చారు. మెత్తం 37 మంది ఫోన్‌లో సంప్రదించారు. డిగ్రీ, పీజీ పరీక్షలు, ఆర్ సెట్, ఎంసిఏ, దూరవిద్య ఎంబిఏ, రీ వేల్యుయేషన్, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ తదితర అంశాలపై ఫోన్‌లో సందేహాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దూరవిద్య సంచాలకులు ఆచార్య పి.హరి ప్రకాష్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, సిడిసి డీన్ ఆచార్య సి.హెచ్ పాండు రంగా రెడ్డి, పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, రవీంద్ర బాబు,ప్రవేశాల సంచాలకులు ఆచార్య నాయుడు, సిఇ సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏయూకు రూ.261.57 కోట్లు గ్రాంటు ' ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్

## ఎంపిక చేస్తున్నట్టు మంత్రి ప్రకటన ' రూ. 1000 కోట్లు వరకూ వచ్చే అవకాశం

**ఏయూ న్యూస్, జూన్:** బడ్జెట్లో ఆంధ్ర విశ్వవిద్యాల యానికి బ్లాక్ గ్రాంట్ కింద రూ.261.57 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రభుత్వం చూపించింది. గత ఏడాది బడ్జెట్ లో 238.165 కోట్లు కేటాయించిన ప్రభుత్వం... ఈ ఏడాది రూ.261.57 కోట్లకు పెంచింది. ఇక రూసా పథకం కింద కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.60 కోట్లు ఇస్తుండగా, రాష్ట్ర వాటాగా రూ.40 కోట్లు అందనున్నాయి. ఈ మేరకు బడ్జెట్లో ప్రభు త్వం ప్రత్యేకంగా ప్రస్తావించింది. అదేవిధంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసినట్టు ఆర్థిక మంత్రి బడ్జెట్లో ప్రస్తావించారు. ఇందులో భాగంగా యూనివర్సిటీకి రూ.వేయి కోట్లు నిధులు అందనున్నాయి. ఈ మొత్తంలో కేంద్రం వాటా రూ. 500 కోట్లు కాగా, రాష్ట్రం వాటాగా రూ.500 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. దీని గురించి బడ్జెట్ ప్రస్తావించడం చూస్తే రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించేందుకు సిద్ధంగా వున్నట్టుందని యూనివ ర్సిటీ అధికారులు చెబుతున్నారు.

# సంపత్ కుమార్‌కు వర్సిటీ డాక్టరేట్

## ఆంగ్ల విభాగంలో పరిశోధనకు డాక్టరేట్ ప్రధానం

## ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థి చవాకుల సంపత్ కుమార్‌కు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు ఎస్.ప్రసన్న శ్రీ పర్యవేక్షణలో ' ఇన్వెస్టిగేటింగ్ మెటీరియల్స్ అండ్ మెథడాలజీ యూజ్డ్ టు టీచ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఇన్ సెంకడరీ స్కూల్స్ ఆఫ్ వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. గురువారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో సంపత్ కుమార్‌కు డాక్టరేట్ ఉత్తర్వులను అందజేసి అభినందించారు.
ప్రస్తుత కరికులంకు అనుగుణంగా తయారు చేసిన పాఠ్య పుస్తకాలపై పరిశోధన సాగించారు. వీటిపై అధ్యాపకులు, విద్యార్థుల అభిప్రాయాలు, ఆలోచనలు స్వీకరించారు. పాఠ్యపుస్తకాలు విద్యార్థుల ఆంగ్ల భాషా జ్ఞానాన్ని, పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో ఎంత వరకు ఉపకరిస్తున్నాయనే అంశాన్ని తన పరిశోధనలో అధ్యయనం చేశారు. ఎటువంటి మెథడాలజీలు, మెథడ్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయనే అంశాలను దీనిలో అధ్యయనం చేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, విద్యా విభాగం యూజీ చైర్మన్ బిఓఎస్ ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో ఆరోగ్య భాగ్యం



**ఏయూ న్యూస్, జూన్:** రాజధానిగా రూపాం. తరం చెందుతున్న విశాఖ ప్రజల అవసరాలు తీర్చే విధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా కేంద్రాన్ని తీర్చిదిద్దు తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చెప్పారు. ఆదివారం ఉదయం బీడ్డులోని యోగా కేంద్రంలో నూతనంగా నిర్మించిన క్లాసూమ్ను ఆయన ప్రారంభించారు. అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీన్ ప్రసాదరెడ్డి మాట్లాడారు. యోగా, ప్రకృతి చికిత్స వంటి విభిన్న భారతీయ ప్రాచీయ చికిత్స విధానాలను అందుబా టులోకి తెస్తామన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడానికి కృషిచేస్తామన్నారు. అనేక దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు సైతం భారతీయ ప్రాచీన వైద్య విధనాలు పరిష్కారాలను చూపుతున్నాయన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అదనపు భవనాలు. నిర్మించి పూర్తిస్థాయిలో వసతులు అందుబాటులో ఉంచు. తామన్నారు. విభిన్న వైద్య సదుపాయాలు, చికిత్సలు ఏర్పాటు చేస్తామన్నారు. అంతర్జాతీయంగా యోగాకు ప్రాధాన్యత, ప్రాచుర్యం పెరుగుతోందన్నారు.
వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ యోగా ఆరోగ్య ప్రదాయినిగా నిలుస్తోందన్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి, మెరుగైన ఆరోగ్యాన్ని పొందడానికి యోగా ఎంతో ఉపయుక్తంగా ఉం దని చెప్పారు. విలేజ్ గౌరవ సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్ మాట్లాడుతూ యోగా విభాగాధిపతి డాక్టర్ కె. రమేష్ బాబు, ఆర్ట్స్ కామర్స్ ఏయూ యోగా కేంద్రాన్ని ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దుతాము కళాశాల ప్రిన్సిపాల్, పాలక మండలి సభ్యులు ఆచార్య శివ న్నారు. విశ్వవిద్యాలయం అధికారులు అందిస్తున్న సహ ప్రసాద్, యూనివర్సిటీ చీఫ్ ఇంజనీర్ శంకర రావు పాల్గొన్నారు.

# దార్శనికుడు విక్రమ్దేవ్ వర్మ

**ఏయూ న్యూస్, జూన్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ప్రో చాన్సలర్, జైపూర్ మహారాజా విక్రమ్ దేవ్ వర్మ జయం తిని ఆదివారం ఏయూలో నిర్వహించారు. భౌతికశాస్త్ర విభాగం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పూలమాల వేసి నివాళి అర్పిం చారు. దార్శనికతతో పనిచేస్తూ విశ్వవిద్యాలయాల అభ్యున్నతికి విక్రమ్దేవ్వర్మ పాటుపడ్డారని సేవలను గుర్తుచేసుకున్నారు. వర్సిటీ నిర్మాణానికి అవసరమైన భూములు, భవనాలను అందించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. దేశం నలుమూలల నుంచి ప్రముఖు లను వర్సిటీకి ఆహ్వానించి, గౌరవించిన ఘనత ఆయన సొంతమన్నారు. విక్రమ్దేవ్ వర్మ విగ్రహం వద్ద కుటుం బ సభ్యురాలు మయూఖ దేవి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యుల నివాళి జా విక్రమదేవవర్మ విగ్రహానికి ఆయన కుటుంబ సభ్యులు ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యురాలు సారికాదేవి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఉన్నత విద్యా వ్యాప్తికి, ఏయూ ప్రగతికి విక్రమే వ్వర్మ విశేష కృషిచేశారన్నారు. కార్యక్రమంలో క్రాంతి పిక్చర్స్ అధినేత ఎన్.వి.రెడ్డి, వజ్జిపర్తి శ్రీనివాస్, కిషన్ ఏయూ భౌతిక శాస్త్ర విభాగం వద్దనున్న జైపూర్ మహారా తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ, పీజీ పరీక్షలపై డైలమా

**ఏయూ న్యూస్, జూన్:** కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో పదో తరగతి పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసినా.. డిగ్రీ, పీజీ పరీక్షల నిర్వహణపై మా కొనసాగుతున్నది. కరోనా వైరస్ శరవేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో డిగ్రీ, పీజీ పరీక్షలను రద్దు చేయాలన్న డిమాండ్ సర్వరా వ్యక్తమవుతున్నది. ఆంధ్ర విశ్వవిద్యాలయం. పరిధిలో 300కుపైగా డిగ్రీ, పీజీ కళాశాలలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో సుమారు లక్షా 70 వేల మంది పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్నారు. పరీక్షల నిర్వహణకు సంబందించిన షెడ్యూల్ను ఇప్పటికీ అధికారులు విడుదల చేశారు. జూలై నెలలో పరీక్షలు జరుగుతాయన్న ఉద్దేశంతో విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. అయితే, కరోనా వైరస్ పాజిటివ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ మెంటరీ పరీక్షలను రద్దు చేసింది. ఈ నేపథ్యంలో డిగ్రీ, పీజీ పరీక్షలను కూడా రద్దు చేయాలని -మందలాది వినతులు వస్తున్నాయని, దీనిపై ప్రభుత్వమే. నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఈ నెల నాటికి స్పష్టత వచ్చే అవకాశముందని యూనివర్సిటీ అధికారులు చెబుతున్నారు.

**ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా...**

ఏయూ పరిధిలోని పలు కళాశాలల్లో సుమారు లక్షా 70 వేల మంది విద్యార్థులు డిగ్రీ, పీజీ పరీక్షలు రాయాల్సి ఉంది. వర్సిటీ పరిధిలో పలు కోర్సులు చదువుతున్న మరో ఆరు వేల మంది విద్యార్థులు కూడా ఉన్నారు. వీరిలో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు చెందిన వాళ్లతోపాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కూడా ఉన్నారు. వీరంతా పరీక్షలు నిమిత్తం ఆయా ప్రాంతాల నుంచి నగరానికి రావడం కొంత ఇబ్బందితో కూడుకున్న వ్యవహారమే ఇతర ప్రాంతాలు నుంచి వచ్చే విద్యార్థులను క్వారంటైన్ చేసే అవకాశముందని బస్సుల్లో ప్రయాణాలకు పరిమితులు విధించిన నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్చి భస్మందని పలువురు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అందువల్ల పరీక్షలు చద్దు చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



## ఊరిస్తున్న...

# ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ హెూదా

### దక్కించుకోవడానికి ఏయూ కసరత్తు్న రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రయత్నం




**ఏయూ న్యూస్, జూన్:** పురాతన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి 'ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ (ఐ.ఇ.) హెూదా ఊరిస్తూనే ఉంది. దేశం లోని కొన్ని ఎంపిక చేసిన విశ్వవిద్యాల యాలు, విద్యాసంస్థలకు ఈ హెూదా ఇవ్వాలని గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయిం చింది. ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయా లతో పోటీ పడేందుకు, వాటిల్లో భారీస్థా యిలో మౌలిక వసతులను అభివృద్ధి చేయ డానికి రూ.వెయ్యి కోట్ల భారీ సహాయం చేస్తోంది. ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఐదేళ్ల కాల వ్యవధి లో విడుదల చేస్తారు. ఈ పథకం కింద ఎంపికవడానికి అన్ని అర్హతలూ ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయం. దేశంలోని వందలాది విశ్వ విద్యాలయాలు. (విద్యా సంస్థలతో పోటీ పడి మొదటి 15 స్థానాల్లో నిలిచింది. కేంద్రం తొలుత ప్రక టించిన విధంగా చూస్తే, ఏయూడి కూడా రూ. వెయ్యి కోట్ల ఆర్థిక సాయం అందాలి. కానీ మొదటి పది స్థానాల్లో నిలిచిన సంస్థలకు మాత్రమే ఇస్తామని చెప్పడంతో ఏయూకు ఆ సహాయం దూరమైపోయింది. దీంతో వర్సిటీ అధికారులు ముఖ్యమంత్రికి, మానవ వనరులశాఖ మంత్రికి విషయం. వివరించారు. కేంద్రం తొలుత ప్రకటించిన ట్టుగా 15 సంస్థలకు ఆ నిధులు ఇస్తే ఏయూకు ఎంతో మేలు కలుగుతుంద చెప్పారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అందితే అత్యంత వేగంగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతం "దని వివరించింది. రాష్ట్ర వినతిపై కేంద్ర మానవ వనరుల శాఖ కలుగా పరిశీలిస్తున్నారు. తాజాగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ఏయూకు %జ%.ఒ.ఇ. హెూదా వస్తుందని ప్రక టించడం గమనార్హం.

ఏయూ దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యా బయాల్లో ఒకటిగా నిలుస్తోంది. ఏ హెచ్.ఆర్.డి విడుదల చేస్తున్న ఎ ఆర్.ఎస్. బ్యాంకుల్లో వర్సిటీల ఏ గంలో ఏటా 30లోపు ర్యాంకును పారి స్తోంది. అన్ని రకాల విద్యాసంస్థల బ్యాంకుల్లో ఎలా 50లోపు స్థాదులోల స్తోంది. ఈ ఎడారి కూడా విశ్వవిద్యాల విద్యాసంస్థల కేటగిరీలో కంచుకున్న విషయం తెలిసింది. ప్రస్తుతం సుమారు 3 విభాగాలతో 7 పీజీ కోర్సులను అందిస్తోంది. ఏటా సుమారు 25 దేశాల నుంచి 200 నుండి వరకు విదేశీ విద్యార్థులు వస్తున్నారు. విభాగాలు ప్రపంచవ్యాప్త గుర్తింప మంది విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో కీలక స్థానాల్లో ఉన్నారు.

# యూజీ, పీజీ పరీక్షలు రద్దు!

**ఏయూ న్యూస్, జూన్:** కరోనా నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టు కొని 2019-20 విద్యాసంవత్సరానికి సంబంధించిన డిగ్రీ, పీజీ, ఇంజినీ రింగ్, తదితర వృత్తివిద్యా కోర్సుల పరీక్షలను నిర్వహించరాదన్న అభి ప్రాయం విద్యాశాఖ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్.. వివిధ వర్సిటీల వీసీలు, ఇతర అధికారులతో యూజీ, పీజీ పరీక్షలు,



రానున్న విద్యాసంవత్సరపు క్యాలెం డర్పై సమీక్ష నిర్వహించారు. యుజీ, పీజీ పరీక్షలు నిర్వహణ సాధ్యాసా ధ్యాలపై సూచనలివ్వాలని కోరారు. దీనిపై అందరు వీసీలు, ఇతర ఉన్న తాధికారులు ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన ఆయా పరీక్షలను నిర్వహించడం సరికాదని, రద్దు చేయడమే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. దీంతో సెమిస్టర్ పరీక్షలను నిర్వహించకుండానే విద్యార్థు లను వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించిన పై తరగతులకు ప్రమోట్ చేయాలని, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గ్రేడింగ్పై ఆయా వర్సిటీలే నిర్ణయం తీసుకోవాలన్న అభిప్రాయానికి వచ్చారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy,
Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham,
Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422